క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

బాలికలు క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే

కాశీబుగ్గ, అక్టోబర్ 19: బాలికలు చదువులతోపాటు క్రీడల్లోనూ రాణించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వరంగల్ 14వ డివిజన్‌లోని ఇన్‌ఫాన్స్ జీసెస్ స్కూల్ ప్రాంగణంలో 9వ తెలంగాణ రాష్ట్రస్థాయి బాలికల సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. తెలంగాణ సర్కార్ క్రీడలకు పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఉంటుందన్నారు. కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. అనంతరం సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి అశోక్‌బాబును అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు తూర్పాటి సులోచన, జన్ను షిభా రాణి, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, ఇన్‌ఫ్రాన్స్ జీసస్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియమ్మ, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.రాజేందర్, డీఎస్‌డీవో సత్యవాణి, కైలాస్‌యాదవ్, లింగం కిరణ్, పీడీలు వెంకటేశ్వర్లు, జె.రాజేశ్వర్, యాదగిరి, ఇంతియాజ్, బీమగాని ముఖర్జీ, వీరగోని స్వప్న, భవాని, బాబు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం..

కరీమాబాద్: ఖిలావరంగల్ మండల శివారులోని జక్కలొద్ది గుడిసెవాసుల కాలనీని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మౌలిక వసతులు కల్పించి, ఇందిరమ్మ పథకంలో అర్హులందరికీ ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు సందీప్, చందు, లక్ష్మణ్, కోటేశ్వర్, రాజేశ్, రాజు, సునీల్, యాకూబ్ పాషా పాల్గొన్నారు.

చేపల పెంపకంతో ఉపాధి పొందాలి

రిజర్వాయర్‌లో చేప పిల్లలను వదులుతున్న యశస్వినీరెడ్డి

రాయపర్తి, అక్టోబర్ 19: చేపల పెంపకంతో మత్స్యకారులు ఉపాధి పొందాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి సూచించారు. శనివారం జిల్లా మత్స్య పారిశ్రామిక శాఖ-రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మండలంలోని మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో 80 వేల చేప పిల్లలను జిల్లా మత్స్యశాఖాధికారి ఏ నాగమణితో కలిసి ఆమె వదిలారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, డీపీవో కల్పన, ఎంపీడీవో గుగులోత్ కిషన్‌నాయక్, కార్యదర్శి పెంచల విజేందర్, ఎస్సారెస్పీ ఏఈలు బానోత్ మల్సూర్‌నాయక్, మాలోత్ శంకర్‌నాయక్, మత్స్యపారిశ్రామిక శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Gopagoni Sairam, S/o: Late Komuraiah, Age: 23 years, Occ: Employee, R/o: H.No. 3-75 Mallareddipalle village Hasanparthy mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

The Residential ACC roof house with open place property bearing GP H.No. 3-132, Assessment No. 148, to an extent of 693.00 Square yards or equivalent to an extent of 579.43 Square meters, including its ACC roof plinth area 332.80 Square feets, within the boundaries
East: Arepally to Kantathmakur Road,
West: House of Sirigiri Venkataiah,
North: House of P. Srinu,
South: CC Road,
Is situated at Kothapally village Hasanparthy mandal of Hanamakonda dist
Date: 19-10-2024

Sd/- **G. LAXMANA MURTHY,** ADVOCATE
20-237, Vidyanagar, Huzurabad. CELL: 94403 69866

రెజ్లింగ్ పోటీలకు మతిన్

ఖానాపురం, అక్టోబర్ 19: అశోక్‌నగర్ సైనిక్‌స్కూల్‌కు చెందిన మహ్మద్ మతిన్ జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సురేందర్ తెలిపా రు. మతిన్ జిల్లాస్థాయి పోటీల్లో, అదేవిధంగా ఈ నెల 16న హైదరాబాద్ జి యాగూడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీ ల్లో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్ సాధించాడని తెలిపారు. దీంతో ఈ నెల 21 నుంచి 24 వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం విద్యార్థి మతిన్‌ను అధ్యాపకులు అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOTS FOR SALE
★HANAMKONDA లోటస్ కాలని, యాదవనగర్ పెట్రోల్‌పంప్ దగ్గర గల నా 166Sq.Yds, 172 Sq.Yds, 176 Sq.Yds, West Face ప్లాట్లు అమ్మబడును. Cont: 9908585485.
NTW-

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

WANTED PLOTS
★★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-336725-All

WANTED
★Req. Cashier, Female Waiter, South Indian Lunch & Tandoori Master, Housekeeping for Restaurant @ AS Rao Nagar. 9393123493, 7995900498.
NT-334839-All

PLOTS FOR SALE
★యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీయందు బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రిసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్ అన్ని వసతులతో. Contact: 8106340199.
NT-333076

WANTED TEACHERS
★Primary Female Teachers to teach(I to v) Telugu & Social And wanted Male warden good salary for fluent English, ELOHIM SCHOOL, Kommala ,wgl, 9390112329,7702026999.
NTW-326339

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

'రైతుబంధు' నిలిపివేతపై నిరసన

- **నేటి నుంచి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు**
- **ఏడాదికి రూ. 15 వేల పెట్టుబడి సాయం రైతులకు అందించాల్సిందే..**
- **దొడ్డురకం ధాన్యానికీ బోనస్ ఇవ్వాలి**
- **నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నల్లబెల్లిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి, అక్టోబర్ 19: కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు పథకానికి రాంరాం పలకడంతో నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం నుంచి బీఆర్ఎస్ నేతృత్వంలో 'రైతు రణం' కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. నల్లబెల్లి మండలకేంద్రంలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తక్షణమే ఏడాదికి ఎకరానికి రూ. 15 వేల పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన మాటను విస్మరించి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రైతుబంధు ఇవ్వలేమని ప్రకటన చేయడం హేయమన్నారు. రైతుబంధుతోపాటు దొడ్డు రకం ధాన్యానికి రూ. 500 బోనస్ ఇచ్చి రైతుకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని సూచించారు. రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి రైతుబంధు, దొడ్డురకం ధాన్యానికి బోనస్ సాధించుకునేందుకు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలకేంద్రాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పెద్ది పార్టీ కార్యకర్తలు, నాయకులు, రైతులు, ప్రజలకు పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, మండల మాజీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, నాయకులు నానెబోయిన రాజారాం, హింగ్లీ శివాజీ, మామిండ్ల మోహన్‌రెడ్డి, క్యాతం శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు కోటలో రాస్తారోకో

ఖిలావరంగల్ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 15 వేలను రైతులకు ఎగ్గొట్టినందుకు నిరసనగా నేడు పడమర కోటలోని అమరవీరుల స్తూపం రాస్తారోకో నిర్వహించనున్నట్లు తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం ఉదయం 10 గంటలకు రైతులు, బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివచ్చి రాస్తారోకోను విజయవంతం చేయాలని కోరారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో జ్ఞానేశ్వర్

చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

ఖిలావరంగల్, అక్టోబర్ 19: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమగ్రశిక్ష సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న చెకుముకి సైన్స్ సంబురాలు- 2024 వాల్ పోస్టర్లను డీఈవో జ్ఞానేశ్వర్ శనివారం ఆవిష్కరించారు. వచ్చే నెల 7న పాఠశాల స్థాయి, 21న మండల స్థాయి, 28న జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు డీఈవో తెలిపారు. డిసెంబర్ 14, 15, 16వ తేదీల్లో ఆదిలాబాద్‌లో రాష్ట్రస్థాయిలో పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ శ్రీనివాస్, జీవీవీ ప్రధాన కార్యదర్శి జీ సుధాకర్, కోశాధికారి అశోక్ పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

'దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'

నర్సంపేటరూరల్, అక్టోబర్ 19: దళితులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం జాతీయ ప్రతినిధి దళితరత్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్ మాట్లాడుతూ దసరా రోజు కన్నారావుపేటలో అగ్రకులానికి చెందిన పలువురు దళితులపై దాడి చేయడం హేయమన్నారు. దాడికి పాల్పడిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొట్ల నరేశ్, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు తడుగుల విజయ్‌మాదిగ, నియోజకవర్గ కన్వీనర్ జలగం రమేశ్, ప్రతాప్, సునీల్, రవి, సురేశ్ పాల్గొన్నారు.

తాటిచెట్టుపై పిడుగు

తాటిచెట్టుకు అంటుకున్న మంటలు

ఖానాపురం, అక్టోబర్ 19: మండలంలోని ఐనపల్లి జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాల సమీపంలో శనివారం మధ్యాహ్నం తాటిచెట్టుపై పిడుగుపడి మంటలు చెలరేగాయి. మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈ క్రమంలోనే పాఠశాల వెనకాలే ఉన్న తాటిచెట్టుపై పెద్ద శబ్దంతో పిడుగుపడింది. భోజనానికి సమాయత్తమైన విద్యార్థినులు ఒక్కసారిగా ఉలికిపడ్డారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

'కారోబార్ల సమస్యలు పరిష్కరించాలి'

నర్సంపేటరూరల్, అక్టోబర్ 19: రాష్ట్ర ప్రభుత్వం కారోబార్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని కారోబార్ల సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొన్నం ఆనంద్, శనిగరం రాజేశ్ కోరారు. శనివారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి అందజేశారు. కారోబార్లు వల్లాల అంకూస్, ఉల్లేరావు రాజయ్య, శ్రీనివాస్, ఎండీ యాకూబ్, సుధాకర్, రమేశ్, శ్రీశైలం, మహేందర్, వీరన్న, కోటి పాల్గొన్నారు.

ఎస్ఎస్‌బీఎం రాష్ట్ర అధ్యక్షుడిగా మోతీలాల్


నియామకపత్రం అందుకుంటున్న మోతీలాల్

ఖిలావరంగల్, అక్టోబర్ 19: ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ మహాసేన సంస్థ రాష్ట్ర అధ్యక్షుడిగా భూక్యా మోతీలాల్ నాయక్‌ను నియమించారు. ఈ సందర్భంగా శనివారం ఎస్ఎస్‌బీఎం జాతీయ అధ్యక్షుడు కొంగర అనిల్‌కుమార్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో జాతీ ఉపాధ్యక్షుడు డీఎస్ ప్రభాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకుల ఉదయ్ కుమార్, నాయకులు రవి, ఎండీ సుభాని, ప్రసన్నకుమార్, మమత, మాధవి పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పారితోషికం

పోచమ్మమైదాన్, అక్టోబర్ 19: వరంగల్ కొత్తవాడలోని ప్రభుత్వ గిర్మాజీపేట ఉన్నత పాఠశాలలో ప్రతిభావంతులైన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నగదు పారితోషికాన్ని శనివారం పంపిణీ చేశారు. ఉల్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెరిట్ సాధించిన 70 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 1000 చొప్పున చెక్కులు అందజేశారు. హెచ్ఎం నాగమణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ మెజిషియన్, మ్యూజిక్ డైరెక్టర్ లామ్యూల్ కొల్లూరి, డీసీఈబీ చైర్మన్ నరసింహారావు, ఉపాధ్యాయులు, గైడ్ టీచర్లు పాల్గొన్నారు.


నగదు పారితోషికం పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

చింతలపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రేవూరి

సంగెం, అక్టోబర్ 19: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కోరారు. చింతలపల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఏ-గ్రేడ్‌కు రూ. 2320, కామన్ గ్రేడ్‌కు రూ. 2300, సన్న రకం ధాన్యానికి రూ. 500 బోనస్ చెల్లించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. అలాగే, సంగెంలోని రైతు వేదికలో 87 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, 50 మందికి రూ. 14.96 లక్షల విలువైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో కాసర్ల రవీందర్, మాజీ ఎంపీపీ కళావతి, నాయకులు మాధవరెడ్డి, జనగాం రమేశ్, ఏవో యాకయ్య, ఏపీఎం డి.కిషన్, నాయకులు ఎం.రమేశ్, ఆగపాటి రాజు, అంజన్‌రావు పాల్గొన్నారు. అలాగే, గీసుగొండ మండలంలోని ఊకల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కొనాయిమాకులలో 43 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి, సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ రామకృష్ణ, సీఈవో రమేశ్, ఎంపీవో ప్రభాకర్, మాజీ ఎంపీపీ సౌజన్య, నాయకులు శ్రీనివాస్, కొమురారెడ్డి, రాజ్‌కుమార్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఖాదర్ ఖాన్ మృతదేహం

నర్సంపేటరూరల్, అక్టోబర్ 19: ద్విచక్ర వాహనాన్ని బొలేరో ఢీకొన్న ఘనటలో రాజస్థాన్‌కు చెందిన యువకుడు మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన ఎండీ ఖాదర్ ఖాన్(24) పట్టణంలోని హాలీవుడ్ షూమార్ట్‌లో కొంతకాలంగా పని చేస్తున్నాడు. షాపునకు తాగునీరు తీసుకొచ్చేందుకు బైక్‌పై క్యాన్‌తో బయల్దేరాడు. బైక్‌ను యూటర్న్ తీస్తుండగా బొలేరో వాహనం వెనక నుంచి ఢీకొట్టింది. దీంతో బైక్ పైనుంచి కిందపడిన ఖాదర్‌ఖాన్ తలకు తీవ్రగాయమైంది. వెంటనే పట్టణంలోని ఏరియా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

చికిత్స పొందుతూ ఒకరు..

రవి(ఫైల్)

పర్వతగిరి: చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన వడ్లకొండ గ్రామంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మల్యాల రవి(42) తొర్రూరు ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 12న ఉదయం విధులు ముగించుకుని బైక్‌పై ఇంటికి వస్తున్నాడు. పర్వతగిరి హెచ్‌పీ పెట్రోల్ బంకు వద్ద మరో బైక్ ఢీకొట్టింది. దీంతో రవి తలకు గాయాలు కావడంతో హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. రవి సోదరుడు దేవేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మృతుడికి భార్య స్వప్న, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కల్లు గీత కార్మికులను ఆదుకోవాలి

మాట్లాడుతున్న సంఘం ప్రతినిధులు

రాయపర్తి, అక్టోబర్ 19: రాష్ట్రంలోని కల్లు గీత కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బాలబోయిన రాంబాబుగౌడ్ కోరారు. కల్లు గీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాన్ని శనివారం రాగన్నగూడెంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం పతాకాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి మేరుగు వీరస్వామి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కల్లు గీత కార్మిక సంఘం రాగన్నగూడెం అధ్యక్షుడిగా బాలగాని చిన్న భిక్షపతిగౌడ్, ఉపాధ్యక్షుడిగా కోల యాకయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శిగా బాలగాని శ్రీనివాస్‌గౌడ్, సభ్యులుగా బెల్లెపల్లి యాదగిరిగౌడ్, బాలగాని పెద్ద భిక్షపతిగౌడ్, బాలగాని కుమారస్వామి, రాంపెల్లి వీరయ్యగౌడ్, బాలగాని సంపత్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ముంజ రాజుగౌడ్, నారగోని సాంబయ్యగౌడ్ పాల్గొన్నారు.

దిన చర్యను రిజిస్టర్‌లో నమోదు చేయాలి

రిజిస్టర్లు అందజేస్తున్న డీఎంహెచ్‌వో

డీఎంహెచ్‌వో డాక్టర్ కే వెంకటరమణ

ఖిలావరంగల్, అక్టోబర్ 19: గ్రామాలు, పట్టణాల్లో ఆశ కార్యకర్తలు దిన చర్యను రిజిస్టర్‌లో నమోదు చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ కే వెంకటరమణ సూచించారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో శనివారం ఆయన ఆశ కార్యకర్తలకు దిన చర్య రిజిస్టర్లను పంపిణీ చేశారు. ప్రసవాలు, నవజాత శిశువులు, బాలింతలు, శిశు మరణాలు, డెంగ్యూ, చికెన్‌గున్యా, డీబీ, లెప్రసీ తదితర వ్యాధుల బారిన పడిన వారికి అందజేస్తున్న చికిత్స వివరాలను రిజిస్టర్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి మోహన్ సింగ్, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్, డీపీహెచ్‌వో జ్ఞానసుందరి పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

పట్టణంలో భిక్షాటన చేస్తున్న నాయకులు

నర్సంపేటరూరల్, అక్టోబర్ 19: పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ దేవేందర్ డిమాండ్ చేశారు. పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరుతూ శనివారం ఏబీవీపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో పట్టణంలో భిక్షాటన చేశారు. పెండింగ్‌లో ఉన్న రూ. 7500 కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలన్నారు. లేదంటే ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాకం రాకేశ్, ఎస్ఎఫ్‌డీ జిల్లా కన్వీనర్ తిప్పారపు గణేశ్, కార్యకర్తలు అఖిల్, శ్రీనివాస్, చరణ్, సిద్దూ పాల్గొన్నారు.

'తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి'

ఖిలావరంగల్, అక్టోబర్ 19: డబుల్ బెడ్‌రూం ఇండ్లు అనర్హులకు కేటాయిస్తూ లక్షల రూపాయలు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్, తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని వర్ధన్నపేట, దౌలతాపూరం గ్రామాలకు చెందిన టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరుపట్ల అంజయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం వినతి పత్రం అందజేశారు. రాయపర్తి మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు సమీపంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ ఇండ్లను అనర్హులకు కేటాయిస్తూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లోని అర్హులకు కేటాయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

కాల్వలోని నీళ్లలో ఉన్న లచ్చమ్మ, బయటకు తీసిన పోలీసులు

మృత్యుంజయురాలు..

- **లో లెవల్ వంతెనలో పడిపోయిన మహిళ**
- **రాత్రంతా మాదన్నపేట రోడ్డు కాల్వలోనే..**
- **రక్షించి ఆస్పత్రికి తరలించిన పోలీసులు**

నర్సంపేటరూరల్, అక్టోబర్ 19: ఓ మహిళ మృత్యువును జయించింది. ప్రమాదవశాత్తు నర్సంపేట-నల్లబెల్లి ప్రధాన రహదారిలోని లో లెవల్ వంతెనలో పడిన ఆ మహిళ బతికిబట్టకట్టింది. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణానికి చెందిన కే లచ్చమ్మ శుక్రవారం రాత్రి మాదన్నపేట రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ఆమెలో లెవల్ వంతెనలో పడిపోయింది. వృద్ధాప్యంలో ఉండడంతో నీటిలో నుంచి లేచే ఓపిక లేక రాత్రంతా కాల్వలోనే ఉండిపోయింది. శనివారం ఉదయం వాకింగ్‌కు వెళ్లిన కొందరు ఆమెను గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కాల్వలో నుంచి లచ్చమ్మను బయటకు తీశారు. అనంతరం వృద్ధురాలిని ఆస్పత్రికి తరలించి వైద్య సేవలు అందించారు.

మెరిట్ జాబితాలో అవకతవకలు

ఇద్దరు అధికారులకు మెమోలు

ఖిలావరంగల్, అక్టోబర్ 19: స్టాఫ్‌నర్సులు, పల్లెదవాఖాన డాక్టర్ల నియామకాల మెరిట్ జాబితాలో అవకతవకలు జరిగాయి. శనివారం జడ్పీ కార్యాలయంలో జరిగిన నియామకాల్లో కొంతమంది అధికారులు సర్టిఫికెట్ల నమోదులో అవినీతికి పాల్పడినట్లు అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె ప్రక్రియను నిలిపి వేయించారు. అలాగే, అవకతవకలకు పాల్పడిన ఆఫీస్ సూపరింటెండెంట్ అనిల్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ రజినీకాంత్‌కు మెమోలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. అయితే, అనివార్య కారణాల వల్ల నియామకాల ప్రక్రియను వాయిదా వేసినట్లు, కలెక్టర్ అనుమతితో తేదీని ఖరారు చేసి అభ్యర్థులకు సమాచారం ఇస్తామని డీఎంహెచ్‌వో వెల్లడించారు.

రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నన్నపునేని

బాధిత కుటుంబాలకు నరేందర్ పరామర్శ

ఖిలావరంగల్/కరీమాబాద్, అక్టోబర్ 19: అనారోగ్యంతో శనివారం మృతి చెందిన మాజీ డిప్యూటీ మేయర్ ఎంబాడి రవీందర్ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట ఏఎంసీ మాజీ చైర్మన్ రమేశ్‌బాబు ఉన్నారు. అలాగే, ఇటీవల మరణించిన బొలిశెట్టి తులసీదాస్ కుటుంబాన్ని నన్నపునేని తోట్లవాడలో పరామర్శించారు. ఆయన వెంట బజ్జూరి వాసు, బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రకాశ్

క్రీడలతో మానసికోల్లాసం

కరీమాబాద్, అక్టోబర్ 19: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని బెటాలియన్ కమాండెంట్ రామ్‌ప్రకాశ్ అన్నారు. మామునూరులోని 4వ బెటాలియన్‌లో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2024 ముగింపు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల దేహదారుఢ్యం పెంపొందుతుందని రామ్‌ప్రకాశ్ అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

నరకాసురవధకు బందోబస్తు కల్పించాలి

కరీమాబాద్, అక్టోబర్ 19: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉర్సు రంగలీలా మైదానంలో నిర్వహించనున్న నరకాసురవధకు బందోబస్తు కల్పించాలని నరకాసురవధ కమిటీ కన్వీనర్ మరుపల్ల రవి కోరారు. ఈ మేరకు శనివారం నరకాసురవధ కమిటీ సభ్యులు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝాను కలిశారు. ఉత్సవానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో వనం కుమార్, ఆవునూరి రాంమూర్తి, దూడ బాలకొమురెల్లి, మరుపల్ల గౌతమ్ పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

మట్టెవాడ, అక్టోబర్ 19: రామన్నపేటలో గుట్కాలు విక్రయిస్తున్న వ్యక్తిని శనివారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ ఏసీబీ మధుసూదన్ ఆదేశాల మేరకు గుట్కా విక్రయ కేంద్రాలపై దాడులు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ తెలిపారు. రామన్నపేటలో వెలిమల రాజు తన కిరాణా షాపులో గుట్కా, పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో తనిఖీ చేయగా, రూ. 36 వేల విలువైన గుట్కా, పొగాకు ఉత్పత్తులు లభించినట్లు చెప్పారు. ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని, రాజుపై కేసు నమోదు చేశారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్సై శరత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి : జేడీ

దుగ్గొండి: అక్టోబర్ 19: పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను విధిగా వేయించాలని వరంగల్ జేడీ డాక్టర్ ఎం.బాలకష్ణ అనారు. నాచినపల్లిలో శనివారం గేదెలు, ఆవులు, ఇతర పశువులకు మండల పశువైద్యురాలు ఎల్.శారద ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత


బాండ్ అందజేస్తున్న మిత్రులు

నెక్కొండ, అక్టోబర్ 19: అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచారు. గుండ్రపల్లికి చెందిన సూత్రపు మహేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. 2008-2009 బ్యాచ్ పదో తరగతి మిత్రులు రూ. 55 వేల విరాళాలు సేకరించారు. మృతుడి కుమార్తెలు శ్రీవల్లి, శ్రీవేణి పేరున బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. శనివారం మహేశ్ దశదినకర్మకు హాజరైన స్నేహితులు బాండ్‌ను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో మిత్రులు సలీం పాషా, రామారపు రాము, కనకం రాజేశ్, బి.శ్వేత, ఎస్‌డీ తైసిని, జి.రాజు, షేక్ సపీర్, బి.మహేశ్, రవికుమార్, సీహెచ్ సందీప్, వెంకటేశ్, సీహెచ్.నరేశ్, బి.రజినికాంత్ పాల్గొన్నారు.